


నేడునింగిలోకి ఈఓఎస్-08 ఉపగ్రహం


# జర్నలిస్ట్ వార్త

RNI NO:Title-Code:-TELTEL02102

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 1 సంచిక - 218 శుక్రవారం16 ఆగష్టు 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# రైతులకు రుణమాఫీ చారిత్రాత్మకం

- ఇందిరమ్మ రాజ్యంలోనే సంక్షేమం, అభివృద్ధి
- పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి రైతుల కళ్ళల్లో ఆనందం నింపుతాం
- గోదావరి, కృష్ణా అనుసంధానంతో ఖమ్మం జిల్లా సస్యశ్యామలం
- ప్రతి నియోజకవర్గానికి 3500 పక్కా ఇళ్ళు
- అభివృద్ధి ఓర్వలేక బీఆర్ఎస్ అబద్ధాలు
- సవాల్ చేసిన హరీష్ రావు రాజీనామా చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి
- వైరా బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



2 లో

# విశ్వవేదికపై తెలంగాణ బ్రాండ్

## రైతు కూలీలకు త్వరలో 12 వేలు
## గోల్కొండలో స్వాంతంత్ర్య వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 15,(జర్నలిస్ట్ వార్త):**
రానున్న రోజుల్లో తెలంగాణను 'ఫ్యూచర్ స్టేట్'గా మార్చనున్నామని, అందుకు కార్యాచరణ ప్రారంభమైందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా విదేశీ పెట్టుబడుల సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని తెలిపారు. అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణలో దశాబ్ద కాలం తర్వాత నిజమైన ప్రజా పాలన మొదలైందన్నారు. బ్రిటీషువారి దాస్య శృంఖలాల నుంచి దేశం ఏవిధంగా విముక్తి చెందిందో... **మిగతాది 2లో...**

# రుణమాఫీ పేరుతో రైతులను మభ్యపెడుతున్న ప్రభుత్వం

## మాఫీ జరగనందువల్లనే రాష్ట్రానికి రాని రాహుల్
## అప్పుడు కరెంట్ పోతే వార్త..ఇప్పుడు కరెంట్ ఉంటే వార్త
## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్, ఆగస్టు 15,(జర్నలిస్ట్ వార్త):**
కాంగ్రెస్ సర్కార్ రూ.2 లక్షల రైతు రుణమాఫీ పేరుతో రైతులను మభ్యపెడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ఆరోపించారు.
రుణమాఫీ సంపూర్ణంగా చేయనందుకే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్రానికి రాలేదని విమర్శించారు. గురువారం ఆయన తెలంగాణ భవన్‌లో జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు నుంచి ఎప్పుడైనా తీర్పు రావొచ్చని తెలిపారు. మైసూర్ బజ్జీలో మైసూర్ ఉండదనేది ఎంత వాస్తవమో, జాబ్ క్యాలెండర్లో జాబ్స్ ఉండయనేది అంతే నిజమని సెటైర్లు వేశారు. ఆగస్టు 15లోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ అబద్ధం చెప్పారని మండిపడ్డారు. స్టేషన్ ఘనపూర్‌కి త్వరలోనే ఉప ఎన్నిక వస్తుందని.. అక్కడి నుంచి బీఆర్ఎస్ నేత రాజయ్య గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కడియం కావ్య, శ్రీహరిని ప్రజలు త్వరలోనే నిలదీస్తారని హెచ్చరించారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావుపై హైకోర్టుకు వెళ్ళామని, మిగతా వారిపై కూడా సుప్రీంకోర్టుకు వెళతామని కెటిఆర్ తెలిపారు. **మిగతాది 2లో...**

# ఉదయం ఉక్కపోత..రాత్రి కుండపోత



**హైదరాబాద్ఆగస్టు 15,(జర్నలిస్ట్ వార్త):**
హైదరాబాద్‌లో గురువారం ప లుచోట్ల భారీ వర్షం కురిసింది. మరోవైపు హైదరాబాద్‌లో వాతా వరణం ఎండాకాలాన్ని తలపిస్తోంది. ఓ పక్క వర్షం..ఇంకో పక్క ఉక్కపోత నెలకొంది. పలు ప్రాంతాల్లో ఉక్కపోతతో నగరవాసు లు ఇబ్బందులు పడుతున్నారు. కాగా గురువారం సాయంత్రం హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసింది. దీంతో ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని అధికారులు సూచించారు. హైదరాబాద్ నగర వ్యాప్తంగా గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. రహ దారిపై వర్షపు నీరు చేరడంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. సెలవు రోజు కావడంతో సాయంత్రం ఇంటి నుంచి బయటకు వచ్చిన నగరవాసులు తడిసి ముద్దయ్యారు. హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసే అవకాశముందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. భారీ వర్ష సూచనపై జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి స్పందించారు. అత్యవసరమైతేతప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు. జీహెచ్ఎంసీ, డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. జీహెచ్ఎంసీలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. భారీ వర్షం కారణంగా ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోయి ట్రా ఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. బోయిన్‌పల్లి, అల్వాల్, సి కింద్రాబాద్, పటాన్‌చెరు,జూబ్లీహిల్స్, ఆర్సీపురం, అమీన్ పూర్, అమీర్‌పేట, హైటెక్ సిటీ, నాంపల్లి, ఖైరతాబాద్, అసెంబ్లీ, లక్డీకాపూల్, దిల్‌షుక్‌నగర్, ఎల్బీనగర్, వనస్థలిపురం సహా పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. అత్యవసరమైతేనే బయటకు రావాలంటూ జీహెచ్ఎంసీ అధికారులు హెచ్చరించారు. ఏదైనా అనుకోని విపత్తు సంభవిస్తే వెంటనే 040-21111111, 9000113667 నంబర్లకు ఫోన్ చేయాలని జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. అయితే నాన్‌స్టాప్ వర్షంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్లన్నీ జలమయం కావడంతో నగరవాసులు తీవ్ర అవస్థలు పడ్డారు. మరోవైపు వరదనీటిని తొలగించేందుకు మ్యాన్‌హోల్స్ ఓపెన్ చేశారు. దీంతో ఆఫీసులు ముగించుకుని ఇంటికి వెళ్లేవారు జాగ్రత్తగా వెళ్లాలని హెచ్చరికలు జారీ చేశారు.

# బ్రేక్‌డ్యాన్స్ వార్

## మహిళలకు ఉచితబస్సుల ప్రయాణంపై కెటిఆర్, తనదైన శైలిలో వ్యంగస్త్రాలు



**హైదరాబాద్ ఆగస్టు 15,(జర్నలిస్ట్ వార్త):**
మహిళలకు ఉచితబస్సుల ప్రయాణంపై కెటిఆర్, తనదైన శైలిలో వ్యంగస్త్రాలు సంధించారు. బస్సుల్లో అల్లం వెల్లు ల్లి, కుట్లు అల్లికలు చేసుకుంటే తప్పేంటన్న మంత్రి సీతక్క వ్యాఖ్యలపై కెటిఆర్ విమర్శలు గుప్పించా రు.బస్సుల్లో అల్లం వెల్లుల్లి, కుట్లు అల్లికలు తాము వద్దనట్లేదని పేర్కొన్నారు. బస్సుల్లో కుట్లు అల్లికలే కాదు, అవసరమైతే బ్రేకు డ్యాన్సులు వేసుకోవచ్చు ని తెలిపారు. బస్సుల్లో సీట్ల కోసం మహిళలు కొ ట్టుకుంటున్నారని, డ్రైవర్లు కండక్టర్లకు కూడా ఇ బ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బస్సులు ఎ క్కువ పెట్టండి, అవసరమైతే ఒక్కొక్కరికి ఒక్కో బ స్సు పెట్టండంటూ ప్రభుత్వంనుద్దేశించి వ్యాఖ్యనించారు.ఆర్‌టిసి బస్సుల్లో మహిళలు బ్రేక్ డ్యా న్స్‌లు, రికార్డింగ్ డాన్స్‌లు చేసుకోవచ్చని కెటిఆర్ అత్యంత జుగుప్సాకరంగా మాట్లాడారని మంత్రి సీతక్క మండిపడ్డారు. మీ తండ్రి కెసిఆర్ మీకు నే ర్పిన గౌరవం, సంస్కారంఇదేనా కెటిఆర్..మీ ఆడపడుచులు అంతా బ్రేక్ డాన్స్‌లు చేస్తున్నారా..? అని అని ప్రశ్నించారు**మిగతాది 2లో...**

# వికసిత్ భారత్ లక్ష్యం

- ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా భారత్
- తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా..
- ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి..
- ప్రపంచం ఎదుగుదలలో భారత్‌ది ప్రత్యేక పాత్ర
- వికసిత్ భారత్ 2047' నినాదం..140 కోట్ల మంది ప్రజల కల
- దేశాభివృద్ధికి నూతన ఆర్థిక విధానాలు
- వొచ్చే ఐదేళ్లలో 75వేల మెడికల్ సీట్ల పెంపు
- నూతన నేర చట్టాలతో న్యాయానికి ప్రాధాన్యత
- మహిళలపై అఘాయిత్యాలకు కఠిన చర్యలు
- ఎర్రకోట వేదికగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ సందేశం
- వరుసగా 11వ సారి జాతీయ పతాకావిష్కరణ

3 లో



# రైతులకు రుణమాఫీ చారిత్రాత్మకం

**జూలూరుపాడు, ఆగస్టు 15, జర్నలిస్ట్ జర్నీ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ఇందిరమ్మ రాజ్యంలోనే అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం పూసుగూడెం వద్ద సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్ ప్రారంభం అనంతరం ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. ముందుగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు సీఎం పంద్రాగస్టు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రైతాంగ సంక్షేమం దృష్ట్యా ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ప్రధానమైన 2 లక్షల రైతు రుణమాఫీని ప్రకటిస్తూ సీఎం ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ%ె% ఎన్నికలకు ముందు వరంగల్ గడ్డమీద జరిగిన సభలో రైతు డిక్లరేషన్ సందర్భంగా 2 లక్షల రుణమాఫీని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ఆనాడు ప్రకటించారని అన్నారు.

రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు ఎనిమిది నెలలుగా నిధుల సమీకరణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు శ్రమించిందన్నారు. పంద్రాగస్టు రోజున రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించామని, ఈ మాట ప్రకారం అధికారంలోకి వొచ్చిన 8 నెలల్లోనే 31 వేల కోట్లు రుణమాఫీ ప్రకటించి రైతు కుటుంబాల్లో ఆనందాన్ని నింపామమని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ పక్రియ చారిత్రాత్మకమని, దేశంలోనే తెలంగాణ రాష్ట్రం రైతు సంక్షేమంలో రోల్ మోడల్ గా నిలుస్తుందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ ప్రకటించి, అమలు కోసం ఐదేళ్ల కాలం సాగదీసిందని అన్నారు. గతంలో రెండు లక్షల రుణమాఫీ తక్షణమే అమలు చేసి చూపాలని బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి హరీష్ రావు సవాల్ విసిరారని, ఇప్పుడు ఆ సవాల్ ను స్వీకరిస్తారా అని ప్రశ్నించారు.

ఇవొచ్చే పంద్రాగస్టు నాటికి పెండింగ్లో ఉన్న సీతారామ ప్రాజెక్టు పనులన్నింటినీ పూర్తిచేసి ఉమ్మడి జిల్లా మొత్తానికి గోదావరి నీళ్లను పారించి, సస్యశ్యామలం చేసి తీరుతామని రైతాంగానికి సీఎం హామీ ఇచ్చారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న పాలమూరు, రంగారెడ్డి, చేవెళ్ల ప్రాజెక్టు పనులను కూడా వేగవంతం చేయడం జరుగుతుందని అన్నారు. కల్లబొల్లి మాటలు చెప్పే నాయకుల మాటలు నమ్మొద్దని, బీఆర్ఎస్ నాయకులు పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోని ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమంతో పాటు, సమగ్రాభివృద్ధి సాధ్యం అవుతుందని సీఎం స్పష్టం చేశారు. బహిరంగ సభలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రహదారులు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రముఖులు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, మట్టా రాగమయి, కోరం కనకయ్య, తెల్లం వెంకట్రావు పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

# రుణమాఫీ పేరుతో రైతులను మభ్యపెడుతున్న ప్రభుత్వం

**(మొదటి పేజీ తరువాయి)**
సీఎం రేవంత్ రెడ్డి 8 నెలల పాలనలో రాష్ట్రంలో కరెంట్ మాయమైంది. కేసీఆర్ పాలనలో కరెంట్ పోతే వార్త, రేవంత్ పాలనలో కరెంట్ ఉంటే వార్త. ఊసరవెల్లులు పాలన చేస్తే తొండలు, బల్లుల వల్ల కూడా కరెంట్ పోతుంది. నోటిఫికేషన్ ఇవ్వకుండానే 30వేల ఉద్యోగాలు ఎలా ఇచ్చారు. కాంగ్రెస్ నిజస్వరూపం తెలంగాణ యువతకు ఇప్పుడిప్పుడే అర్థం అవుతోంది. జాబ్ క్యాలెండర్ పేరుతో జాబ్‌లెస్ క్యాలెండర్ విడుదల చేశారు. రేవంత్ ప్రభుత్వం రైతుబంధు ఎగ్గొట్టి రుణమాఫీ అని బిల్డప్ ఇస్తోంది. ఆగస్టు 15 వచ్చినా రెండు లక్షల రుణమాఫీ కాలేదు. అందుకే రాహుల్ గాంధీ రమ్మన్నా రావడం లేదు. రేవంత్ రెడ్డి తులం బంగారం కాదు తులం ఇనుము కూడా ఇవ్వరు. ఆసరా రూ.4 వేలు పెంచుతాం అని మాట తప్పారు. బీఆర్ఎస్‌ది కుటుంబ పాలన అని విమర్శలు చేశారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా రేవంత్ రేవంత్ సోదరులే కనిపిస్తున్నారు. ఇది కుటుంబ పాలన కాదా? కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు నెరవేర్చాలి. లేదంటే ప్రజల్లోనే వారి వైఫల్యాలను ఎండగడతాం.రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డి కంపెనీకి రూ. వెయ్యి కోట్ల టెండర్ ఇచ్చారు. రాష్ట్రం దివాళా తీసిందని రేవంత్ మాట్లాడుతున్నారు. ఇలా అబద్దాలు చెబితే ఎవరైనా నమ్ముతారా? 2019లోనే మా సర్కార్‌తో కాగ్నిజెంట్ ఒప్పందం చేసుకుంది. కాగ్నిజెంట్‌ను కాంగ్రెస్ తీసుకొచ్చినట్లుగా కవరింగ్ ఇస్తున్నారు. మాయ మాటలు, స్టంట్లతో ప్రభుత్వం ఎక్కువ రోజులు నడపలేరు' అని కేటీఆర్ పేర్కొన్నారు. '2014లో కాంగ్రెస్ సర్కార్ మాకు రాష్టాన్ని అప్పజెప్పిన నాటికి తెలంగాణ రూ.300 కోట్ల రెవెన్యూ మిగులు రాష్ట్రం. 2023లో మేము తిరిగి రాష్టాన్ని అప్పగించే నాటికి రూ.5 వేల 900 కోట్ల రెవెన్యూ మిగులు ఉంది. అప్పులు చేస్తే రెవెన్యూ మిగులు రాష్ట్రంగా ఎలా ఉంటుంది. బీజేపీతో చీకటి ఒప్పందం చేసుకోవడానికి మాకేం ఖర్మ. మాకు ఒప్పందం ఉంటే మా ఇంటి ఆడ బిడ్డ ఇన్ని రోజులు జైలులో ఉంటుందా. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ వీపు చింతపండు అవుతుంది. త్వరలోనే అన్ని నియోజక వర్గాల్లో శిక్షణ తరగతులు పెడతాం. కేసీఆర్ పూర్తి చేసిన సీతారామ ప్రాజెక్ట్‌ను రేవంత్ తానే పూర్తి చేసినట్లు చెబుతున్నారు. ఈ స్టంట్లతో ప్రజలను మోసం చేయలేరు' అని కేటీఆర్ అన్నారు

.

# బ్రేక్ డ్యాన్స్ వార్

.**(మొదటి పేజీ తరువాయి)** ఆడవాళ్ళంటే కెటిఆర్ గౌరవం లేదని అన్నారు. మహిళల పట్ల కెటిఆర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం అని, భేషరతుగా కెటిఆర్ తెలంగాణ మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆడవాళ్ళను కించపరిచే విధంగా బ్రేక్ డాన్సులు చేసుకోండి అనడం మీ బుర్రలో ఉన్న బురదకు నిదర్శనమని విమర్శించారు. గత పది సంవత్సరాలు హైదరాబాద్‌లో క్లబ్బులు, పబ్బులు, బ్రేక్ డాన్సులు ఎంకరేజ్ చేసిన చరిత్ర మీది అని కెటిఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. . మహిళలు ఆర్థికంగా ఎదగాలని మహిళల కోసం సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్నామని, అందులో భాగంగా పేద మహిళలకు రవాణా భారాన్ని తగ్గించేందుకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. శ్రమ జీవులు, శ్రామిక మహిళలు ప్రయాణ సమయంలో సమయం వృధా చేయకుండా ఏదో పని చేసుకుంటే తప్పేంటి..? అని కెటిఆర్‌పై సీతక్క ప్రశ్నల వర్షం కురిపించారు.కేంద్ర, రాష్ట్ర మహిళా కమిషన్‌లు కేసులు నమోదు చేయాలి : మంత్రి పొన్నం ప్రభాకర్ఆర్‌టిసి మహిళలకు ఉచితంగా ప్రయాణం ఇవ్వడాన్ని జీర్ణించుకోలేని కెటిఆర్ తెలంగాణలోని మహిళా అక్క చెల్లెళ్లపై ఫేక్ వీడియోలతో ఉల్లి అల్లం ఆర్టీసి బస్సులో తీస్తున్నారు అని ప్రచారం చేశారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ఇప్పుడు బ్రేక్‌డాన్స్‌లు చేసుకొమ్మని అవమానపరచిన కెటిఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర, రాష్ట్ర మహిళా కమిషన్‌లు కేసులు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆర్‌టిసి బస్సులో ప్రయాణిస్తున్న మహిళల పట్ల అవమానపరిచే విధంగా మాట్లాడడం మానుకోవాలని మంత్రి హితవు పలికారు.

# విశ్వవేదికపై తెలంగాణ బ్రాండ్

**(మొదటి పేజీ తరువాయి)**
అదే స్ఫూర్తి, అదే పోరాట పటిమతో అంతిమ పోరాటం చేసి 2023 డిసెంబరు 3న తెలంగాణ స్వేచ్ఛ పొందిందని, రాష్ట్రంలో తొలిసారి ప్రజాస్వామ్యబద్ధ పాలన సాగుతోందన్నారు.

తమ నిర్ణయాల్లో తప్పు జరిగితే సరిదిద్దుకుంటున్నామని, ఎవరైనా తప్పుడు ఆరోపణలు చేసినా సంయమనాన్ని పాటిస్తున్నాం అని చెప్పారు. ఎన్నికల్లో చెప్పినట్లుగా ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తున్నాం అని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో గురువారం గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం 10 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి గోల్కొండ కోటపై మువ్వన్నెల పతాకాన్ని ఆవిష్కరించారు. జెండా ఎగురవేశాక జాతీయ గీతాలాపన అనంతరం కొత్తగా స్వరపర్చిన జయ జయహే తెలంగాణ గీతాలపన ఆహూతులను అలరించింది. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి రేవంత్ ప్రసంగించారు. "తెలంగాణ బ్రాండ్‌ను విశ్వవేదికపై సగర్వంగా చాటాలనే లక్ష్యంతో నేను, మంత్రి శ్రీధర్‌బాబు అమెరికాలో పర్యటించి, అంతర్జాతీయ దిగ్గజ సంస్థల అధినేతలు, ప్రతినిధులతో భేటీ అయ్యాం.తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలను వివరించాం. ఫ్యూచర్ స్టేట్‌గా తెలంగాణను పరిచయం చేశాం. బేగరికంచె వద్ద శంకుస్థాపన చేసుకున్న ఫోర్త్ సిటీ, మూసీ రివర్ ఫ్రంట్, రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం, అంతర్జాతీయ మౌలిక సదుపాయాలు, మెట్రో విస్తరణ తదితర ఆలోచనలను వారితో పంచుకున్నాం. జనవరిలో దావోస్ పర్యటనలో భాగంగా రూ.40 వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకున్నాం. ఇది పెట్టుబడుల ఆకర్షణలో ఒక రికార్డు" అని వివరించారు.రాష్ట్రానికి పెట్టుబడుల సాధన కోసం ఇటీవల చేపట్టిన అమెరికా, దక్షిణ కొరియా పర్యటన విజయవంతమైందని, 19 అగ్రశ్రేణి కంపెనీలతో చర్చలు జరిపామని, రూ.31,532 కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు జరిగాయని, తద్వారా 30 వేల మందికి పైగా నేరుగా ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందని వివరించారు. సకల జనులు సుఖశాంతులతో శోభిల్లే తెలంగాణగా మార్చేందుకు ప్రజా ప్రభుత్వం పాలన అందిస్తుందని హామీ ఇస్తున్నానని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ... సంక్షేమానికి పెద్దపీట వేస్తూ విశ్వ వేదికపై తెలంగాణను సగర్వంగా నిలిపే పాలనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇస్తున్నామని వ్యాఖ్యానించారు.

# కెటిఆర్ వ్యాఖ్యలపై మహిళా కమిషన్ సుమోటో కేసు

హైదరాబాద్,ఆగస్టు 15,(జర్నలిస్ట్ వార్త):భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ వ్యాఖ్యలను తెలంగాణ మహిళా కమిషన్ సుమోటోగా తీసుకుంది. మహిళల పట్ల కేటీఆర్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్టు మహిళా కమిషన్ అభిప్రాయపడింది. తెలంగాణ మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు ఉన్నాయని కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద 'ఎక్స్'లో పోస్టు చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలపై విచారణ జరపాలని మహిళా కమిషన్ ఆదేశించింది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంపై కేటీఆర్ తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బస్సుల్లో అల్లం- వెల్లుల్లి, కుట్లు, అల్లికలు చేసుకుంటే తప్పేంటన్న మంత్రి సీతక్క వ్యాఖ్యలపై స్పందించారు. 'బస్సుల్లో కుట్లు, అల్లికలు మేం వద్దనట్లేదు. అవసరమైతే బ్రేక్ డ్యాన్స్‌లు వేసుకున్నా మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. బస్సుల్లో సీట్ల కోసం ప్రయాణికులు తన్నుకుంటున్నారు. ఆర్టీసీ సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. బస్సుల సంఖ్య పెంచాలని కోరుతున్నాం' అని కేటీఆర్ అన్నారు. మరోవైపు, కేటీఆర్ వ్యాఖ్యలపై రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీరాజ్ శాఖమంత్రి సీతక్క మండిపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని కేటీఆర్ జీర్ణించుకోలేక పోతున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా తన పద్ధతి మార్చుకోవాలని సూచించారు. మహిళలపై కేటీఆర్‌కు ఏ మాత్రం గౌరవం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బేషరతుగా మహిళా సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# మణిపూర్‌లో అసాధారణ పరిస్థితులు అక్కడ పర్యటించి నిజాలు తెలుసుకోండి

## ప్రధాని మోడీకి రాహుల్ వినతి

న్యూఢిల్లీ,ఆగస్టు 15,(జర్నలిస్ట్ వార్త):
జాతుల మధ్య హింస కారణంగా ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో అసాధారణ పరిస్థితులు నెలకొన్నాయని.. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో పర్యటించాలని ప్రధాని నరేంద్ర మోదీకి లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు తీసుకు వచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పని చేస్తున్నాయనే భావన మణిపూర్ ప్రజల్లో సాధ్యమైనంత త్వరగా తీసుకు రావాలని ప్రధాని మోదీకి ఈ సందర్భంగా రాహుల్ గాంధీ సూచించారు.

ఆగస్ట్ 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకులు జరుపుకుంటున్న వేళ.. గురువారం ఎక్స్ వేదికగా ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మణిపూర్ ప్రజలకు సంబంధించిన ఫోటోను ఆయన షేర్ చేశారు. జాతుల మధ్య వైషమ్యాల కారణంగా మణిపూర్ ప్రజలకు ఓదార్పు ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీకి ఈ సందర్భంగా ఆయన సూచించారు.తేడాది మేలో మణిపూర్‌లోని కుకీ, మెయితీ జాతుల మధ్య జరిగిన ఘర్షణలో దాదాపు 200 మందికిపైగా మరణించారు. ఈ ఘర్షణ చోటు చేసుకున్న నాటి నుంచి ఆ రాష్ట్రంలో రాహుల్ గాంధీ మూడు సార్లు పర్యటించారు. జులైలో సైతం రాహుల్ గాంధీ పర్యటించారు. ఈ సందర్భంగా ఇంఫాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ చాలా కాలం క్రితం మణిపూర్‌లో పర్యటించారన్నారు.యన మరోసారి ఈ రాష్ట్రంలో పర్యటించి.. మణిపూర్‌లో ఏం జరిగిందో తెలుసుకోవాలన్నారు. మణిపూర్ ప్రజలే కాదు.. దేశ ప్రజలంతా ఆ రాష్ట్రంలో ప్రధాని మోదీ పర్యటించాలని కోరుకుంటున్నారని తెలిపారు. అలా పర్యటించడం ద్వారా ఆ రాష్ట్ర ప్రజల భావాలను ప్రధాని మోదీ తెలుసుకుంటారనే భావన వారిలో వ్యక్తమవుతుందని చెప్పారు. మణిపూర్‌లో నెలకొన్న పరిస్థితులను చక్కదిద్దేందుకు కేంద్రానికి కాంగ్రెస్ పార్టీ తన వంతు సహకారం అందిస్తుందని ప్రధాని మోదీకి ఈ సందర్భంగా రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.

# రాజ్‌భవన్‌లో ఎట్‌హోమ్‌కు సిఎం రేవంత్ హాజరు

## స్వయంగా స్వాగతించిన గవర్నర్ జిష్ణుదేవ్






హైదరాబాద్‌ఆగస్టు 15,(జర్నలిస్ట్ వార్త):
పంద్రాగస్టును పురస్కరించుకుని రాజ్‌భవన్‌లో గవర్నర్ బిష్ణుదేవ్ తేనీటి విందు ఇచ్చారు. ఎట్‌హోమ్ కార్యక్రమం నిర్వహిచడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు పలువురు హాజరయ్యారు. అలాగే పలువురు అధికారులు, ఇతర నేతలు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా వగర్నర్ దంపతులు స్వయంగా ఆహుతను ఆహ్వానించారు. ఇదిలావుంటే కార్యక్రమానికి విపక్ష బిఆర్‌ఎ÷- దూరంగా ఉంది. ఇకపోతే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ వెళ్లనున్నారు. రెండ్రోజులపాటు పర్యటించి వివిధ కంపెనీలతో భేటీ కానున్నారు. అలాగే రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై అధిష్ఠానం పెద్దలతో మాట్లాడనున్నారు. ఇటీవలే అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన సీఎం మరోసారి ఢిల్లీకి వెళ్లనుండడం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండ్రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ఆపిల్, ఫాక్స్ కాన్ కంపెనీ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. తెలంగాణలో పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనపై వారితో చర్చించనున్నారు. అలాగే శనివారం రోజున కాంగ్రెస్ హై కమాండ్‌తో భేటీ కానున్నారు. నూతన పీసీసీ చీఫ్, మంత్రి వర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టులపై కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీలతో సీఎం రేవంత్ చర్చించనున్నారు. రాష్ట్ర సచివాలయం ఎదురుగా ఏర్పాటు చేయనున్న రాజీవ్ గాంధీ విగ్రహం ప్రారంభోత్సవ కార్యక్రమానికి సోనియా గాంధీని ఆహ్వానించనున్నారు. అలాగే వరంగల్‌లో నిర్వహించే రైతు కృతజ్ఞత సభకు రాహుల్ గాంధీని ఆహ్వానిస్తారు. అదే రోజు సాయంత్రం తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారు.

# బాసర పుణ్యక్షేత్రంలో చోరీ కలకలం

## అర్ధరాత్రి చోరీకి పాల్పడ్డ దుండగుడు

బాసర,ఆగస్టు 15,(జర్నలిస్ట్ వార్త): ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో చోరీ కలకలం రేపుతుంది. రాత్రి 10.30 గంటల సమయంలో దుండగుడు అమ్మవారి ఆలయంలో ప్రవేశించి హుండీలను పగలగొట్టి చోరీలకు పాల్పడ్డాడు. అనంతరం అక్కడే ఉన్న ప్రధాన హుండీని తెరవడానికి శతవిధాల ప్రయత్నం చేసి విఫలమయ్యాడు. చోరీ చేస్తున్న దృశ్యాలు అన్ని సిసి కెమెరాలో రికార్డు అయింది. అంతకు ముందు దొంగ హోంగార్డుల కళ్లు కప్పి లడ్డు పులిహోర టికెట్ కౌంటర్‌ను పగలగొట్టి కౌంటర్‌లోని నగదు దోచుకున్నాడు. అనంతరం తాపీగా గోశాల నుండి ఇనుప కంచెను తొలగించి గోపురంపై నుండి ఆలయంలోకి 10.30 ప్రాంతంలో ప్రవేశించాడు. అమ్మవారి ఆలయంలోని ఉపఆలయం దత్తాత్రేయ ఆలయం ముందర హుండీని పగలగొట్టి నగదును దోచుకెళ్లినట్టు తెలుస్తోంది. అనంతరం మహంకాళి ఆలయం ముందర ఉన్న కౌంటర్‌ను తెరిచి వస్తువులను చిందవందర చేశాడు. ఆగంతకుడు సుమారు ఆలయంలో గంటకు పైగా భద్రతా సిబ్బంది కళ్లు కప్పి చోరీ చేస్తున్నా పసిగట్టలేకపోవడంపై తీవ్ర అనుమానాలు వ్యక్త



మవుతున్నాయి. పోలీసులు ఫింగర్ ప్రింట్, డాగ్‌స్కాడ్‌తో క్షుణ్ణంగా పరిశీలించారు. అమ్మవారి ఆలయంలో చోరీ జరిగిన ఆలయాన్ని బైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్,ముథోల్ సీఐ మల్లేష్, ఆలయ ఈవో విజయరామారావు పరిశీలించారు.

# వికసిత భారత్ మనందరి లక్ష్యం

**న్యూఢిల్లీ :** భారత దేశ ప్రస్థానం ప్రపంచానికే స్ఫూర్తిదాయకమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన జాతినుద్దేశించి ప్రసంగించారు. దేశ పౌరులకు ప్రధాని నరేంద్ర మోదీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత మాట్లాడుతూ.. హర్ ఘర్ తిరంగా వేడుకలు దేశవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయన్నారు. దేశం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుందామని పిలుపునిచ్చారు. దేశం కోసం జీవితాలను పణంగా పెట్టిన మహనీయులు ఎందరో ఉన్నారని.. ప్రాణాలర్పించిన మహనీయులకు దేశం రుణపడి ఉందననారు. భారత్ ప్రస్థానం ప్రపంచానికే స్ఫూర్తిదాయకమని.. శతాబ్దాల తరబడి దేశం బానిసత్వంలో మగ్గిందన్నారు. స్వాతంత్ర్యం కోసం ఆనాడు 40కోట్లమంది ప్రజలు పోరాడారని.. ఇప్పుడు దేశ జనాభా 140 కోట్లకు పెరిగిందని చెప్పారు. ఈ 140కోట్ల జనం కలలను సాకారం చేయాల్సి ఉందన్నారు. ఇందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగాలన్నారు. కొన్నేళ్లుగా విపత్తులు దేశాన్ని ఇబ్బందిపెట్టాయని.. విపత్తు బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలిపారు.



**వికసిత భారత్ మనందరి లక్ష్యం**

2047 నాటికి వికసిత భారత్ మనందరి లక్ష్యమని ప్రధాని తెలిపారు. భారత్‌ను ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా మార్చాలని.. తయారీరంగంలో గ్లోబల్ హబ్‌గా భారత్‌ని తీర్చిదిద్దాలన్నారు. ప్రపంచానికే అన్నంపెట్టే స్థాయికి భారత్ ఎదగాలని.. దేశాభివృద్ధికి పాలనా సంస్కరణలు అవసరమన్నారు. న్యాయవ్యవస్థలో సంస్కరణలు అవసరమని అభిప్రాయపడ్డారు. అంతరిక్షంలో భారత స్పేస్‌స్టేషన్ త్వరలో సాకారం కావాలన్నారు. మనం అనుకుంటే 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని చెప్పారు. వికసిత భారత్ 2047 నినాదం 140కోట్ల మంది కలల తీర్మానమని.. దళితులు, పీడితులు, ఆదివాసీలు గౌరవంగా బతకాలన్నారు. వోకల్ ఫర్ లోకల్ అనేది ప్రభుత్వ వ్యూహమని.. వోకల్ ఫర్ లోకల్ నినాదం ఆర్థిక వ్యవస్థలో మార్పులు తీసుకువచ్చిందని చెప్పారు.

సర్జికల్ స్ట్రయిక్స్‌ను ప్రజలు స్మరించుకుంటున్నారు

సర్జికల్ స్ట్రయిక్స్‌ను దేశ ప్రజలు సగర్వంగా స్మరించుకుంటున్నారని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అభివృద్ధి బ్లూప్రింట్‌గా సంస్కరణలు తీసుకువస్తున్నామని.. నేషన్ ఫస్ట్.. రాష్ట్ర హిత్ సుప్రీం సంకల్పంతో ముందుకెళ్తున్నామన్నారు. బ్యాంకింగ్ రంగంలో ఎన్నో సంస్కరణలు అమలు చేశామని తెలిపారు. భారత బ్యాకింగ్ వ్యవస్థ ప్రపంచంలోనే బలమైందని.. జల్‌జీవన్ మిషన్ ద్వారా 15కోట్ల మందికి లబ్ధి చేకూరిందన్నారు. భారత్ చిరుధాన్యాలు ప్రపంచంలోని అందరికీ చేరాలని.. భారీ సంస్కరణలు తెచ్చేందుకు ప్రభుత్వం సంకల్పం తీసుకుందన్నారు. దేశాభివృద్ధికి నూతన ఆర్థిక విధానాలు అమలు చేస్తున్నామని.. ఉపాధి కల్పనలో గణనీయమైన ప్రగతి సాధించామన్నారు. యువతకు నూతన ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

**కొత్తగా 75 వేల మెడికల్ సీట్లు**

వచ్చే ఐదేళ్లలో దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీల్లో అదనంగా 75 వేల సీట్లు కల్పిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఎర్రకోట మీదుగా స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం ఇచ్చిన ఆయన ఈ ప్రకటన చేశారు. దేశవ్యాప్తంగా హెల్త్‌కేర్ రంగంలో సిబ్బంది కొరత ఉందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఈ సమస్య తీర్చాలని ప్రభుత్వం ముందుకి ఎన్నో డిమాండ్‌లు వచ్చాయి. ఈ క్రమంలోనే మోదీ చేసిన ప్రకటన కీలకంగా మారింది. అడ్మిషన్‌ల కోసం ఎంతో డబ్బు ఖర్చు చేసి సీట్ రాక ఇబ్బంది పడుతున్న విద్యార్థులను ఉద్దేశించి ఈ ప్రకటన చేశారు మోదీ. ఇకపై ఈ ఇబ్బంది లేకుండా చూసుకుంటామని అన్నారు. గత పదేళ్లలో దాదాపు లక్ష వరకూ మెడికల్ సీట్‌లు పెంచామని స్పష్టం చేశారు.అయినా..ఏటా కనీసం 25 వేల మంది విద్యార్థులు విదేశాలకు వెళ్లి అక్కడ మెడిసిన్ చదువుతున్నారని అన్నారు. ఈ సమస్య లేకుండా వచ్చే ఐదేళ్లలో మెడికల్ సీట్‌లు పెంచాలని నిర్ణయించుకున్నట్టు వెల్లడించారు. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకూ 88% మేర మెడికల్ కాలేజ్‌ల సంఖ్య పెరిగినట్టు ఆరోగ్యశాఖ వెల్లడించింది. 2014లో 387గా ఉన్న కాలేజీల సంఖ్య ఇప్పుడు 731కి పెరిగిందని స్పష్టం చేసింది. హాస్పిటల్స్ సంఖ్యనీ పెంచనున్నట్టు ఇప్పటికే మోదీ సర్కార్ ప్రకటించింది. అందుకోసం బడ్జెట్‌లో రూ.90 వేల కోట్ల నిధులు కేటాయించింది. ఇటీవల నీట్ పేపర్ లీక్ వ్యవహారంతో మెడికల్ సీట్‌ల అంశం మరోసారి తెరపైకి వచ్చింది. అడ్మిషన్‌ల కోసం అడ్డదారులు తొక్కుతున్నారన్న వాదనలు వినిపించాయి. ఇదంతా సీట్ల సంఖ్య తక్కువగా ఉండడం వల్ల జరిగిందని వాదించిన వాళ్లూ ఉన్నారు. ఇప్పటికే ఈ కేసుని సీబీఐ విచారిస్తోంది. ఇకపై ఎప్పుడూ ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అయితే...సీట్‌ల సంఖ్య పెంచడం సంగతి సరే మరి అక్కడ భద్రత సంగతేంటని ప్రశ్నిస్తున్నారు కొందరు నెటిజన్లు. కోల్‌కత్తాలో ట్రైనీ డాక్టర్ అత్యంత దారుణంగా అత్యాచారానికి గురై ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన ఇప్పటికే దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. రాజకీయంగానూ పెద్ద దుమారమే రేపింది. ముఖ్యంగా ఆమెపై అత్యాచారం జరిగిన తీరు అందరికీ తీవ్ర ఆగ్రహం కలిగిస్తోంది. అంత పాశవికంగా ప్రవర్తించిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ దేశవ్యాప్తంగా డాక్టర్‌లు నినదిస్తున్నారు. మహిళా భద్రత సంగతేంటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడు మోదీ చేసిన ప్రకటనతో "మెడికల్ సీట్‌లు పెంచడం కాదు. కాలేజీల్లో భద్రత పెంచండి" అని సోషల్ మీడియాలో కొందరు పోస్ట్‌లు పెడుతున్నారు. "సీట్‌లు పెంచి ఏం లాభం..? ఇలాంటి దారుణాలు జరగాలనేనా" అని ఘాటుగా స్పందిస్తున్నారు. "వైద్య విద్యను అంత ఖరీదు చేసేసి సీట్‌లు పెంచితే ఎవరికి ఉపయోగం" అని ఇంకొందరు వాదిస్తున్నారు.

**ఆకాశమే హద్దుగా ఎదుగుదాం**

మూడవసారి దేశానికి సేవ చేసే అవకాశాన్ని ఇచ్చిన ప్రజలకు మోదీ కృతజ్ఞతలు తెలియజేశారు. దేశంలో 60 ఏళ్ల తర్వాత వరుసగా మూడోసారి దేశానికి సేవ చేసే అవకాశాన్ని ఒక పార్టీకి ప్రజలు కల్పించారని ప్రధాని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదాల్లో తనకు ఒకే ఒక సందేశం కనిపిస్తోందన్నారు. ప్రతి వ్యక్తికి సేవ, ప్రతి కుటుంబానికి సేవ, ప్రతి ప్రాంతానికి సేవ చేస్తూ అభివృద్ధిలో కొత్త శిఖరాలు చేరుకోవాలనే సందేశం ప్రజలు ఇచ్చారన్నారు. ఇలాంటి తీర్పు ఇచ్చిన ప్రజలకు తాను కృతజ్ఞత తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రజలకు స్వేచ్ఛ లభించిందన్నారు మోదీ. ప్రతి పని, సౌకర్యం కోసం ప్రభుత్వానికి చేయి చాచే పని లేదన్నారు ప్రధాని మోదీ. నేడు ప్రభుత్వం ఇంటింటికీ కుళాయి నీరు, గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తోంది. ఇవి చిన్నచిన్నవే అయినా ప్రపంచ దేశాల్లో భారతదేశ ప్రతిష్ట పెరిగిందన్నారు. 2947నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా మార్చేందుకు సూచనలు చేయాలని ప్రజలను కోరారు మోదీ. ఇప్పటికే వచ్చిన సూచనలు మన పౌరుల కలలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తున్నాయన్నారు. కొంతమంది భారతదేశాన్ని నైపుణ్యాల రాజధానిగా మార్చాలని సూచించారని పేర్కొన్నారు. మరికొందరు భారతదేశం తయారీ కేంద్రాలు కావాలని అన్నారు. దేశం స్వావలంబన సాధించాలని, గ్రీన్‌ఫీల్డ్ నగరాలు నిర్మించాలి, భారతదేశం సొంతగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించాలి ఇలా చాలా సూచనలు ప్రజలు చేశారు. వీటి కోసం మరింత కష్టపడి పని చేస్తామన్నారు. దేశ ప్రజలు చాలా ఆకాంక్షలతో ఉన్నారని ప్రధాని మోదీ అన్నారు. ప్రతి రంగంలో పనిని వేగవంతం చేయడంపై దృష్టి పెట్టామన్నారు. మార్పు కోసం అవసరమైన మౌలిక సదుపాయాలపై పని చేద్దామన్నారు. పౌరుల మౌలిక వసతులు పటిష్టం చేయాలని అభిప్రాయపడ్డారు. దీనివల్ల ప్రజల ఆదాయం రెట్టింపు అవుతుందన్నారు. గత దశాబ్ద కాలంలో రోడ్లు, రైల్వేలు, హైవేలు, పాఠశాలలు,కళాశాలలు, ఆసుపత్రులు, వైద్య కళాశాలలు, రెండు లక్షల పంచాయతీలకు ఆప్టికల్ ఫైబర్, నాలుగు కోట్ల పక్కా ఇళ్ల నిర్మాణం వంటి మౌలిక సదుపాయాలు కల్పించామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దేశ ప్రజల కోసం అవసరం లేని 1500కు పైగా చట్టాలు రద్దు చేశామని గుర్తు చేశారు. చిన్న చిన్న తప్పులకే జైల్లో పెట్టే చట్టాలు రద్దు అయ్యాయని వివరించారు. క్రిమినల్ లా మార్చామన్నారు. ఈజ్ ఆఫ్ లివింగ్ మిషన్ దిశగా అడుగులు వేయడానికి సహాయం చేయమని ప్రతిపక్షాలకు పిలుపునిచ్చారు. అంతరిక్ష రంగమే మనతో ముడిపడి ఉన్న భవిష్యత్తు అని మోదీ అన్నారు. అంతరిక్ష పరిశోధన రంగంలో చాలా మెరుగుపడ్డామన్నారు. వందలాది స్టార్టప్‌లు వచ్చాయని తెలిపారు. భారతదేశాన్ని బలోపేతం చేయడంలో ఈ అంతరిక్ష రంగం ముఖ్యమైందిగా అభివర్ణించారు. నేడు ప్రైవేట్ ఉపగ్రహాలు, రాకెట్లను ప్రయోగిస్తున్నారు. మన విధానం, ఉద్దేశాలు సరైనవి అయితే కచ్చితంగా మంచి ఫలితాలు లభిస్తాయని అన్నాకుతమపై నమ్మకంతో బాధ్యతల అప్పగించినప్పుడు భారీ సంస్కరణలు చేపట్టాం. మేము కేవలం చప్పట్లు కొట్టడం కోసం కాకుండా మార్పు కోసం సంస్కరణలు ఎంచుకున్నాం. బలవంతంగా సంస్కరణలు అణలు చేయడం లేదు, కానీ బలోపేతం చేయడానికి అమలు చేస్తున్నాం. రాజకీయాల కోసం సంస్కరించడంలేదు. భారతదేశం గొప్పగా మారాలనే సంకల్పంతో అడుగులు వేస్తున్నామన్నారు.

# జమ్మూ కశ్మీర్ డీజీపీగా నళిన్ ప్రభాత్

**న్యూఢిల్లీ :** ఇటీవల కాలంలో జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాద దాడులు తరచు చోటు చేసుకుంటున్నాయి. మరోవైపు జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల నగారా మరికొద్ది రోజుల్లో మోగనుంది. అలాంటి వేళ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ రాష్ట్ర డీజీపీగా నళిన్ ప్రభాత్‌ను నియమించింది.

అక్టోబర్ 1న డీజీపీగా బాధ్యతలు..

అక్టోబర్ 1వ తేదీన ఆయన ఈ బాధ్యతలు చేపట్టనున్నారని తెలిపింది. ఈ ఆదేశాలు జారీ అయిన నాటి నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఆయన జమ్మూ కశ్మీర్ స్పెషల్ డైరెక్టర్ జనరల్‌గా కొనసాగుతారని ఆ ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఆ రాష్ట్ర ప్రస్తుత డీజీపీ ఆర్ ఆర్ స్వైన్.. సెప్టెంబర్ 30వ తేదీన రిటైర్ కానున్నారు. ఈ నేపథ్యంలో ఆ పదవిలో నళిన్ ప్రభాత్‌ను నియమించింది. ఈ మేరకు గురువారం కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ పదవిలో ఆయన మూడేళ్ల పాటు కొనసాగుతారని పేర్కొంది.

ఆంధ్రప్రదేశ్ కేడర్ అధికారి..

1992 బ్యాచ్ ఐపీఎస్ నళిని ప్రభాత్ ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన అధికారి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వివిధ జిల్లాల ఎస్పీగానే కాకుండా.. గ్రేహౌండ్స్‌లో సైతం పని చేశారు. ఆ సమయంలో రాష్ట్రంలో మావోయిస్టుల ఏరివేతకు ఆయన అవలంభించిన విధి విధానాల పట్ల కేంద్ర ప్రభుత్వం సైతం ప్రశంసలు కురిపించింది. ఆ క్రమంలో పలు పోలీస్



పతకాలను సైతం నళిన్ ప్రభాత్ అందుకున్నారు. ప్రస్తుతం నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్‌జీ) డైరెక్టర్ జనరల్‌గా ఆయన కొనసాగుతున్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన నళిన్ ప్రభాత్‌ను అరుణాచల్ ప్రదేశ్, గోవా, మిజోరాం, కేంద్రపాలిత ప్రాంతాల కేడర్‌లో మూడేళ్లు పని చేసేందుకు అపాయింట్‌మెంట్ కమిటీ ఆఫ్ కేబినెట్ (ఏసీసీ) బుధవారం నిర్ణయించింది.

**ఓ వైపు ప్రధానిగా మోదీ ప్రమాణ స్వీకారం.. మరోవైపు జమ్మూ కశ్మీర్‌లో..**

2024, జూన్ 9వ తేదీన ప్రధానిగా నరేంద్ర మోదీ.. ముచ్చటగా మూడోసారి ప్రమాణ స్వీకారం చేశారు. నాటి నుంచి జమ్మూ కశ్మీర్‌లో వరుసగా ఉగ్రదాడులు ఊపందుకున్నాయి. దీంతో ఆ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉగ్రదాడుల్లో భారత సైన్యానికి చెందిన పలువురు ఉన్నతాధికారులు, సైనికులు మృతి చెందుతున్నారు. అలాంటి వేళ.. రాష్ట్రంలో ఉగ్రవాదానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా చర్యలు చేపట్టారు. అందులోభాగంగా ఆ రాష్ట్రంలోని ఉన్నతాధికారులతో అమిత్ షా భేటీ నిర్వహించారు. ఆ క్రమంలో రాష్ట్రంలో శాంతి భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. దీంతో ఉగ్రవాద చర్యలు నిర్మూలనకు కఠిన చర్యలు అవలంభించాలని ఈ సందర్భంగా జమ్మూ కశ్మీర్ ఉన్నతాధికారులకు అమిత్ షా ఆదేశించారు.

**ఆర్టికల్ 370 రద్దు తర్వాత.. అందుకోసమే నళిన్ ప్రభాత్..**

మరోవైపు ఆర్టికల్ 370 రద్దు అనంతరం సెప్టెంబర్ 30వ తేదీ లోపు జమ్మూ కశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుంది. అందులో భాగంగా మరో వారం .. పది రోజుల్లో ఆ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికల నగారా మోగనుంది. దీంతో ఉగ్రవాదులు మళ్లీ రెచ్చిపోయే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు పునరుద్దరించడమే కాకుండా.. అసెంబ్లీ ఎన్నికలు సైతం ప్రశాంతంగా నిర్వహించేందుకు నళిన్ ప్రభాత్‌ను జమ్మూ కశ్మీర్‌కు కేంద్రం పంపిందనే ఓ చర్చ సైతం కొనసాగుతుంది.

# విద్యార్థిని కొట్టి చంపిన మావోయిస్టులు

**రాయపూర్:** స్కూల్‌లో చదువుతున్న ఒక విద్యార్థిని పోలీస్ ఇన్‌ఫార్మర్‌గా మావోయిస్టులు అనుమానించారు. బంధువు చనిపోవడంతో సొంత గ్రామానికి వచ్చిన అతడ్ని కొట్టి చంపారు. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పువర్తి గ్రామానికి చెందిన 16 ఏళ్ల శంకర్, దంతెవాడ జిల్లా పల్నార్ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నాడు. వారం రోజుల క్రితం కాన్సు సమస్య వల్ల కుటుంబానికి చెందిన ఒక మహిళ మరణించడంతో పువర్తికి వచ్చాడు. అయితే పోలీస్ ఇన్‌ఫార్మర్‌గా అనుమానించిన మావోయిస్టులు మంగళవారం రాత్రి ఆ యువకుడిని కొట్టి చంపారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోస్ట్‌మార్టం కోసం శంకర్ మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు శంకర్ అన్నయ్య 19 ఏళ్ల సోయం సీతారామ్‌ను కూడా వారం రోజుల కిందట మావోయిస్టులు దారుణంగా హత్య చేశారు. అయితే పోలీసులకు సమాచారం ఇవ్వని కుటుంబ సభ్యులు గుట్టుగా అంత్యక్రియలు నిర్వహించారు. ఆ తర్వాత మావోయిస్టుల భయంతో శంకర్ కుటుంబం గ్రామం విడిచి వేరే ప్రాంతానికి వెళ్లిందని పోలీసులు తెలుసుకున్నారు.



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాహుల్‌కు వెనుక సీటు కేటాయింపు.. మండిపడిన కాంగ్రెస్



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అవమానించారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. చివరి నుంచి రెండో వరుసలో ఒలింపిక్ క్రీడాకారుల మధ్య ఉన్న సీటులో ఆయనను కూర్చోపెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కేబినెట్ మంత్రికి సమానమైన హోదా ఉన్న ప్రతిపక్ష నేతకు ప్రాధాన్యత ప్రకారం ముందు వరుసలో సీటు కేటాయిస్తారన్న విషయాన్ని గుర్తు చేసింది. ప్రధాని మోదీ చిల్లర మనస్తత్వానికి ఇదే సాక్ష్యమని కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనాతే విమర్శించారు. 'చిన్న మనస్తత్వం ఉన్నవారి నుంచి పెద్ద విషయాలు ఆశించడం వ్యర్థం. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని ఐదో వరుసలో కూర్చోబెట్టడం ద్వారా మోదీ తన నిరుత్సాహాన్ని ప్రదర్శించారు. అయితే రాహుల్ గాంధీకి ఎలాంటి పట్టింపులేదు. ప్రజల సమస్యలను ఆయన లేవనెత్తుతూనే ఉంటారు' అని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. అయితే మీరు, మీ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్య సంప్రదాయాలు, ప్రతిపక్ష నాయకుడి పట్ల ఎలాంటి గౌరవం లేదన్నది ఇది నిరూపిస్తున్నదని మండిపడ్డారు. కాగా, కాంగ్రెస్ నాయకుడు వివేక్ తంఖా కూడా దీనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ కార్యక్రమాలను రాజకీయం చేయడానికి రక్షణ శాఖను మీరు అనుమతించలేరంటూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌పై మండిపడ్డారు. అయితే 2014 తర్వాత ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రతిపక్ష నేత పాల్గొనడం ఇదే తొలిసారి.

## యూజర్ ఐడీ లీక్.. ఒకే గ్రామంలో పుట్టినట్లు ఆరు రాష్ట్రాల్లో జనన ధృవీకరణ పత్రాలు జారీ



**లక్నో:** జనన ధృవీకరణ పత్రాలు జారీ చేసేందుకు సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (సీఆర్ఎస్) కోసం గ్రామ కార్యదర్శికి కేటాయించిన యూజర్ ఐడీ లీక్ అయ్యింది. కొందరు వ్యక్తులు ఈ ఐడీని దుర్వినియోగం చేశారు. అదే గ్రామంలో పుట్టినట్లు ఆరు రాష్ట్రాల్లో 800కుపైగా జనన ధృవీకరణ పత్రాలు జారీ చేశారు. ఈ విషయం వెలుగులోకి రావడంతో దర్యాప్తు కోసం జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సించావలి సాని గ్రామంలో సుమారు వెయ్యి మందికిపైగా జనాభా ఉన్నారు. కాగా, సించవలి సాని గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈశ్వర్‌చంద్ ఆగస్టు 5న సీఆర్ఎస్ పోర్టల్ లాగిన్ ఐడీ వివరాలు పొందారు. ఆ గ్రామ జనాభా 1,100 మంది ఉండగా ఇప్పటి వరకు 814 జనన ధృవీకరణ పత్రాలు జారీ అయ్యాయని గమనించారు. గత 19 నెలలుగా ఆ గ్రామానికి కేటాయించిన యూజర్ ఐడీ ద్వారా ఉత్తరప్రదేశ్‌లో 780, జార?ండ్‌లో 13, బీహార్‌లో 12, మధ్యప్రదేశ్, హర్యానాలో నాలుగు చొప్పున, కర్ణాటకలో ఒకటి చొప్పున బర్త్ సర్టిఫికెట్లు జారీ చేసినట్లు గుర్తించారు. మరోవైపు అన్ని జనన ధృవీకరణ పత్రాల్లో సించావలి సాని గ్రామాన్ని పుట్టిన ప్రాంతంగా పేర్కొనడం చూసి ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈశ్వర్‌చంద్ షాక్ అయ్యారు. వెంటనే ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సీఆర్ఎస్ యూజర్ ఐడీ లీక్ కావడం, దానిని దుర్వినియోగం చేసి బర్త్ సర్టిఫికెట్లు జారీ చేయడంపై దర్యాప్తు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మరిన్ని రాష్ట్రాల వారికి కూడా ఇదే గ్రామంలో పుట్టినట్లు బర్త్ సర్టిఫికెట్లు జారీ చేసి ఉండవచ్చని అనుమానిస్తున్నారు.

## డీఎంకే పార్టీలో భారీగా మార్పులు..



**చెన్నై:** రాబోవు శాసనసభ ఎన్నికలల్లోనూ మరోమారు విజయం సాధించే దిశగా డీఎంకేలో భారీగా మార్పులు జరుగనున్నాయి. పార్టీలోని వివిధ విభాగాలకు నూతన జవసత్వాలు కల్పించేందుకు పార్టీ అధ్యక్షుడు స్టాలిన్ సహా సీనియర్ నేతలు చర్యలు చేపడుతున్నారు. ప్రస్తుతం డీఎంకే సంస్థాగత పరంగా 72 జిల్లాల కార్యదర్శులున్నారు. వీరిలో సీనియర్ మంత్రులు, సీనియర్ జిల్లా కార్యదర్శులున్న జిల్లాల్లో ఐదు శాసనసభ నియోజకవర్గాలు ఉన్నాయి. తక్కిన పార్టీ జిల్లాల్లో రెండు మూడు నియోజకవర్గాలు మాత్రమే ఉన్నాయి. ప్రస్తుతం పార్టీని మరింత విస్తృతపరిచేందుకు చెన్నైలో మూడు శాసనసభ నియోజకవర్గాలకు ఓ జిల్లా కార్యదర్శి చొప్పున నియమించాలని పార్టీ అధిష్టానం నిర్ణయిచింది. ఇతర జిల్లాల్లో రెండు శాసనసభ నియోజకవర్గాలకు ఓ జిల్లా కార్యదర్శి చొప్పున నియమించనుంది. ఆ మేరకు పార్టీలో 117 జిల్లా కార్యదర్శులను నియమించేందుకు అధిష్టానం వ్యూహరచన చేస్తోంది. ప్రస్తుతం యువజన సంక్షేమం, క్రీడాశాఖ మంత్రి ఉదయనిధి కొత్తగా జిల్లా కార్యదర్శులను నియమించే విషయమై అన్ని జిల్లాల నాయకులతో సంప్రదించినట్లు తెలుస్తోంది. ఆ ప్రకారం రూపొందించిన నివేదికను పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్‌కు ఆయన త్వరలో అందించనున్నారు. ఆ ప్రకారం ప్రస్తుతం మంత్రి పీకే శేఖర్ బాబు ఇన్‌ఛార్జిగా ఉన్న చెన్నై ఈస్ట్ జిల్లాను రెండు శాఖలుగా విభజించనున్నారు. మంత్రి సుబ్రమణ్యం ఇన్‌ఛార్జిగా ఉన్న చెన్నై సౌత్ జిల్లా, మంత్రి దామో అన్బరసన్ ఇన్‌ఛార్జిగా ఉన్న కాంచీపురం నార్త్ జిల్లాను విభజించి కొత్తగా మరికొన్ని జిల్లా శాఖలు ఏర్పాటు చేయనున్నారు. తెన్‌కాశి, విరుదునగర్, కన్నియాకుమారి, శివగంగ, రామనాథపురం జిల్లాలు సహా పలు జిల్లాల్లోనూ జిల్లా శాఖలను విభజించి కొత్తశాఖలు ఏర్పాటు చేసి జిల్లా శాఖ కార్యదర్శుల సంఖ్యను పెంచనున్నారు. ఒలింపిక్స్ క్రీడలకు వెళ్ళిన మంత్రి ఉదయనిధి బుధవారం నగరానికి తిరిగిరానున్నారు. ఆ తర్వాత ఒకటి రెండు రోజుల్లో డీఎంకే సమన్వయకమిటీ సమావేశం ఆయన అధ్యక్షతన జరుగనుంది. ఆ సమావేశంలో పార్టీలో కొత్త జిల్లా శాఖలను ఏర్పాటు చేసే విషయమై సమగ్రంగా చర్చించనున్నారు. ఈనెల 16న జరుగనున్న డీఎంకే జిల్లా కార్యదర్శుల సమావేశంలో 2026 శాసనసభ ఎన్నికల వ్యూహరచనలపై కూడా సమీక్ష జరుపనున్నారని తెలుస్తోంది.

# దెబ్బతిన్న ఏపి బ్రాండ్‌ను నిలబెడతాం

**అభివృద్ధిని పట్టాలకు ఎక్కిస్తున్నాం**

**విధ్వంసం అయిన వ్యవస్థలను గాడిన పెడుతున్నాం**

**అంతర్జాతీయనగరంగా అమరావతి నిర్మాణం**

**15శాతం వృద్ధిరేటు సాధించడమే లక్ష్యం**

**నదుల అనుసంధానం మా ప్రభుత్వ విధానం**

**ఐదేళ్లలో కోల్పోయిన స్వేచ్ఛను ప్రజలకు అందించాం**

**ఉచిత ఇసుక విధానంతో ప్రజలకు మేలు చేసాం**

**తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలే ప్రసక్తి లేదు**

**విజయవాడలో స్వాతంత్ర్య ఉత్సవాల్లో సిఎం చంద్రబాబు**



విజయవాడఆగస్టు 15,(జర్నలిస్ట్ వార్త):
గత ఐదేళ్లలో దెబ్బతిన్న ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను తిరిగి పొందేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. గత ఐదేళ్ల పాలనలో వ్యవస్థలన్నీ భ్రష్టు పట్టాయని అన్నారు. మళ్లీ పరిస్థితిని గాడిన పెట్టి, అభివృద్ధిని పట్టాలకు ఎక్కిస్తున్నామని, అమరావతిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దుతామని సిఎం చంద్రబాబు ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లాడారు. గత ఐదేళ్లుగా ప్రజలు కోల్పోయిన స్వేచ్ఛను అందించేందుకు కట్టుబడి ఉంటాం. ప్రజలకు ఉపయోగపడే విధానాలు రూపొందిస్తున్నాం. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలనకు శ్రీకారం చుట్టాం. 100 రోజుల ప్రణాళిక టార్గెట్‌గా అన్ని శాఖల్లో సమీక్షలు చేస్తున్నాం. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన శాఖల్ని పునరుద్ధరిస్తున్నాం అని వివరించారు. 1857 కంటే ముందే బ్రిటిష్ దుర్మార్గపు పాలనపై తెలుగు నేల తిరుగుబాటు చేసిందని చరిత్రకారులు చెబుతున్నారు.. ఇది చైతన్యం కలిగిన ప్రాంతం. విభజనతో ఏర్పడిన నవ్యాంధ్రకు రాజధాని కూడా లేని పరిస్థితిలో నాడు పాలన ప్రారంభించాం. అటువంటి పరిస్థితి నుంచి ప్రభుత్వాన్ని పట్టాలెక్కించాం. మాకున్న అనుభవం, ప్రజల సహకారంతో కొద్ది కాలంలోనే నిలదొక్కుకున్నాం. 120కి పైగా సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ప్రథమంగా నిలిచాం. రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకుని దేశం దృష్టిని ఆకర్షించాం అని వివరించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం నిర్దిష్ట నిర్ణయాలతో పాలన సాగించబోతున్నాం. నూతన ఆలోచనలతో 15 శాతం వృద్ధిరేటు సాధించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం. దేవుడి దయ వల్ల సాగునీటి ప్రాజెక్టులకు జులైలోనే జలకళ వచ్చింది. కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులన్నీ నిండాయి. సమర్థ నీటి నిర్వహణ ద్వారా అన్ని ప్రాంతాలకు సాగునీరందిస్తాం. రైతు ఆదాయం పెంచి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం. వంశధార, నాగావళి, గోదావరి, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానం మా ప్రభుత్వ విధానం. గత ప్రభుత్వ అసమర్థతతో దెబ్బతిన్న పోలవరాన్ని ముందుకు తీసుకెళ్తాం. యువతకు అవకాశాలు సృష్టిస్తే అద్భుతాలు సాధిస్తారు. అందుకే నైపుణ్య గణనకు శ్రీకారం చుట్టాం. దీంతో మెరుగైన ఉపాధి అవకాశాలు లభించేలా చూస్తాం. గత ప్రభుత్వం నిర్మాణ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. గత ప్రభుత్వ ఇసుక దోపిడీపై సీఐడీ విచారణ జరిపిస్తాం. కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఉచిత ఇసుకపై నిర్ణయం తీసుకున్నాం. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఇసుకను ఆర్డర్ చేసుకునే వెసులుబాటు కల్పించాం. మరింత పకడ్బందీగా దీన్ని అమలు చేస్తాం. ప్రభుత్వ ఉద్యోగులంటే ప్రభుత్వంలో భాగస్వాములు. వాళ్లకు ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నాం. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం, సూపర్ సిక్స్‌తో 6 హామీలు ఇచ్చాం. రాష్ట్ర పరిస్థితిపై ఏడు అంశాల్లో శ్వేతపత్రాలు విడుదల చేశాం. పోలవరం, అమరావతి, రాజధాని, విద్యుత్ వంటి శాఖలపై శ్వేతపత్రాలు విడుదల చేశాం. సహజ వనరుల దోపిడీని బహిర్గతం చేస్తాం. తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం. నాటి అక్రమాలపై లోతైన దర్యాప్తు చేయిస్తాం. అక్రమార్కులను శిక్షించి తీరుతాం అని చంద్రబాబు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని అనుసరించాలి

**-ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు పొంగులేటి**



గుడివాడ ఆగస్టు 15,(జర్నలిస్ట్ వార్త): దేశంలోని ప్రతిఒక్కరూ భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అనుసరించాలని ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు పొంగులేటి జయరాజు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక గౌరీశంకరపురంలోని అంబేద్కర్ మెమోరియల్ భవన్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను పొంగులేటి ఎగురవేశారు. అనంతరం జరిగిన సభలో పొంగులేటి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు జరుగుతున్నాయన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా దేశానికి దశ, దిశను నిర్దేశించారన్నారు. అన్నివర్గాలను దృష్టిలో పెట్టుకుని భారత రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందన్నారు. విద్యకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రతి గ్రామంలోనూ ఇంగ్లీష్ మీడియం విద్యను ప్రవేశపెట్టాలన్నారు. దేశంలో కుల, మతాలున్నప్పటికీ ప్రతిఒక్కరూ దేశాభివృద్ధికి ఐక్యంగా పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు నీలం ప్రభాకర్, దారం కరుణాకర్, ఎర్రమాల వీరాస్వామి, దోనే కోటిబాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులో ఆలిండియా రైల్వే ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పొంగులేటి ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేయడం జరిగింది.

## అన్న క్యాంటీన్లను చంద్రబాబు పైసా వసూల్ క్యాంటీన్లుగా మార్చారు: వైసీపీ



విజయవాడఆగస్టు 15,(జర్నలిస్ట్ వార్త):
ఏపీలో అన్న క్యాంటీన్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సంగతి తెలిసిందే. మరోవైపు, ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ తీవ్ర విమర్శలు గుప్పించింది. అన్న క్యాంటీన్లను చంద్రబాబు పైసా వసూల్ కేంద్రాలుగా మార్చారని విమర్శించింది. ప్రభుత్వమే అన్న క్యాంటీన్లను నిర్వహిస్తుందని ఇంతకాలం కలరింగ్ ఇచ్చిన చంద్రబాబు ఇప్పుడు మాట మార్చారని దుయ్యబట్టింది. ప్రజల సొమ్మును దోచుకునేందుకు ఏపీ సీఎం చంద్రబాబు మరో ప్లాన్ వేశారని ఆరోపించింది. అన్న క్యాంటీన్లకు టీడీపీ రంగులు వేసి ఆర్భాటం చేశారని... ఇప్పుడు ప్రజల నుంచి విరాళాల సేకరణ అని మాట్లాడుతున్నారని ఎద్దేవా చేసింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా వైసీపీ విమర్శలు గుప్పించింది. అన్న క్యాంటీన్ల నిర్వహణలో ప్రజలు భాగస్వాములు కావాలని... విరాళాలు ఇవ్వాలని కోరుతూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యల వీడియోను షేర్ చేసింది.

## కుమార్తెతో పవన్ సెల్ఫీ మురిపెం

**ఆద్యతో పవన్ సెల్ఫీ.. నెట్టింట పెద్ద ఎత్తున వైరల్..**




కాకినాడ:ఆగస్టు 15,(జర్నలిస్ట్ వార్త):
కుమార్తెని ఇష్టపడని తండ్రి ఎవరైనా ఉంటారా? అది సెలబ్రిటీ అయినా సామాన్యుడైనా ఎవరైనా సరే తనయ పట్ల మక్కువ చూపాల్సిందే. దీనికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా అతీతులేం కాదు. గతంలో రేణు దేశాయ్. ఓపెన్ హార్ట్ విత్ ఆర్కే కార్యక్రమంలో పవన్‌కు ఆయన కుమార్తె ఆద్యతో ఉన్న అనుబంధం గురించి వివరించారు.కానీ ఇటీవలి కాలంలో పవన్ చాలా సందర్భాల్లో అది అక్షరాలా నిజం అని చెప్పకనే చెప్పారు. ఇక ఇవాళ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకకు పవన్ కూతురు ఆద్యతో కలిసి హాజరయ్యారు. కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తండ్రీ కూతుళ్లు సందడి చేశారు. అక్కడ ఆద్యతో పవన్ తీసుకున్న సెల్ఫీ నెట్టింట తెగ వైరల్ అవుతోంది. జనసేన కేడర్, పవన్ అభిమానులు ఆ ఫోటోని చూసి తెగ మురిసిపోతున్నారు. దానికి నెట్టింట పెద్ద ఎత్తున షేర్లు, లైక్స్, కామెంట్స్ వెల్లువెత్తుతున్నాయి.

# ప్రజా సంపద దుర్వినయోగాన్ని సహించం

**గతంలో కర్నాటకకు అక్రమంగా ఎర్రచందనం**

**కాకినాడలో జాతీయ జెండా ఆవిష్కరించిన పవన్ కళ్యాణ్**



కాకినాడ,ఆగస్టు 15,(జర్నలిస్ట్ వార్త):
ప్రజా సంపద దుర్వినియోగం చేసిన వారిలో ఎవరినీ వదిలిపెట్టమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. రాష్ట్రంలో ఎర్రచందనాన్ని కొట్ట ఇకర్నాటకలో అమ్ముకున్నారని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాకినాడ పోలీసు పరేడ్ మైదానంలో జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లాడారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయన్నారు. ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందని పేర్కొన్నారు. శేషాచలం అడవుల్లో కొట్టేసిన ఎర్రచందనం కర్ణాటకలో అమ్ముకున్నారన్నారు. రాష్టాభివృద్ధికి షణ్ముఖ వ్యూహంతో ముందుకెళ్తున్నామని చెప్పారు. మధ్యాహ్న భోజనానికి డొక్కా సీతమ్మ పేరు.. పేదల ఆకలి తీర్చడానికి ఏర్పాటు చేసే క్యాంటీన్లకు ఎన్టీఆర్ పేరు పెట్టామని పవన్ కల్యాణ్ వివరించారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో పవన్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవవందాన్ని స్వీకరించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు గత వైసీపీ ప్రభుత్వంలో పూర్తిగా క్షీణించాయన్నారు. శాంతి భద్రతలు లేకపోతే రాష్ట్రంలో పెట్టుబడి పెట్టడానికి ఎవరూ ముందుకు రారన్నారు. అందుకే శాంతి భద్రతలను సమర్థవంతంగా నిర్వహించడాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రంలో ఆడపిల్లలు, సగటు ప్రజల జోలికి ఎవరు వచ్చినా ఊరుకునేది లేదన్నారు. ఇదే విషయం కలెక్టర్, ఎస్పీల సదస్సులోనూ స్పష్టం చేశామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా చిన్నాభిన్నం అయిపోయిందని విమర్శించారు. జల జీవన్ మిషన్ ప్రాజెక్టులకు పైపులు వేసి మంచి నీటి వసతి ఏర్పాటు చేయలేదన్నారు.÷ాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత దారుణంగా ఉంటే గత ప్రభు త్వం ఋషికొండ ప్యాలెస్ లాంటి విలాస భవనాలను నిర్మించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం మాటల్లో కాదు చేతల్లో చేసి చూపిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.



## నేడు శ్రీహరికోట నుంచి నింగిలోకి ఈఓఎస్-08 ఉపగ్రహం

**ఆగస్టు 16 ఉదయం 9.17 గంటలకు ప్రయోగం**

విజయవాడఆగస్టు 15,(జర్నలిస్ట్ వార్త):భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో నేడు భూ పరిశీలన ఉపగ్రహం ఈవోఎస్-08ని రోదసిలోకి పంపించనుంది. ఆంధ్రప్రదేశ్ లోని శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి ఈ ఉపగ్రహాన్ని ఎస్ఎస్ఎల్వీ-డీ3 రాకెట్ ద్వారా ప్రయోగించనున్నారు. ఇస్రో... ఉపగ్రహ ప్రయోగాల కోసం ఎక్కువగా పీఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీ రాకెట్లపై ఆధారపడుతూ వస్తోంది. ఇటీవల ఎస్ఎస్ఎల్వీ పేరిట రూపొందించిన సరికొత్త రాకెట్ ను వినియోగిస్తోంది. రేపటి ప్రయోగం ఎస్ఎస్ఎల్వీ పరంపరలో మూడోది. ఈవోఎస్-08 శాటిలైట్ ను మోసుకుంటూ ఎస్ఎస్ఎల్వీ-డీ3 రాకెట్ ఆగస్టు 16వ తేదీ ఉదయం 9.17 గంటలకు నింగిలోకి దూసుకెళ్లనుంది. ఉపగ్రహాన్ని భూమికి 475 కిలోమీటర్ల ఎగువన వృత్తాకార కక్ష్యలో ప్రవేశపెట్టనున్నట్టు ఇస్రో వెల్లడించింది. ఎస్ఎస్ఎల్వీ చాలా ప్రత్యేకమైన రాకెట్. దీన్ని కేవలం 72 గంటల వ్యవధిలో ప్రయోగానికి సిద్ధం చేయవచ్చు. ముఖ్యంగా ఈ రాకెట్ ద్వారా ఉపగ్రహాలను రోదసిలోకి తీసుకెళ్లేందుకు చాలా తక్కువ ఖర్చవుతుంది. 2022లో తొలిసారిగా నిర్వహించిన ఎస్ఎస్ఎల్వీ రాకెట్ ప్రయోగం విఫలమైంది. ఆ మరుసటి ఏడాది నిర్వహించిన ప్రయోగం విజయవంతం కావడంతో ఇస్రో శాస్త్రవేత్తల్లో ఉత్సాహం నెలకొంది. ఈసారి ఎస్-ఎస్ఎల్వీ మోసుకెళ్లనున్న ఈవోఎస్-08 ఉపగ్రహం ఎలక్ట్రో ఆప్టికల్ ఇన్ ఫ్రారెడ్ పేలోడ్ (ఈవోఐఆర్), గ్లోబల్ నేవిగేషన్ శాటిలైట్ సిస్టమ్ రిఫ్లెక్టోమెట్రీ పేలోడ్ (జీఎన్ఎస్ఎస్-ఆర్) తదితర వ్యవస్థలను కలిగి ఉంటుంది.

# మరో సినిమాను లైన్‌లో పెట్టిన విశ్వక్‌సేన్




టాలీవుడ్ యాక్టర్ విశ్వక్‌సేన్ ఇటీవలే గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. ప్రస్తుతం రవితేజ ముళ్లపూడి దర్శకత్వంలో మెకానిక్ రాకీ సినిమాలో నటిస్తున్నాడు విశ్వక్ సేన్. ఈ మూవీలో మీనాక్షి చౌదరి, శ్రద్ధాశ్రీనాథ్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ మూవీ అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా విశ్వక్‌సేన్ కొత్త సినిమా విఎస్ 13 ప్రీ లుక్ విడుదల చేయగా.. విశ్వక్‌సేన్ వైట్ షర్ట్ అండ్ ఖాకీ ప్యాంట్‌లో పిస్తోల్‌తో గ్యాంగ్ వార్‌ను నియంత్రించే పోలీస్‌గా కనిపిస్తున్న హాఫ్ లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. తాజాగా విఎస్13 లాంచ్ చేశాడు విశ్వక్‌సేన్. ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. శ్రీధర్ గంటా కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రొడక్షన్ నంబర్ 8గా రానున్న ఈ మూవీ షూటింగ్ త్వరలోనే షురూ కానుంది. నానితో దసరా లాంటి బ్లాక్ బస్టర్ హిట్‌ను అందించిన శ్రీలక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి దీనిని తెరకెక్కిస్తున్నాడు. హిట్ తర్వాత ఈ చిత్రంలో విశ్వక్‌సేన్ మరోసారి పోలీసాఫీసర్ గెటప్‌లో కనిపించబోతున్నాడు. హై ఆక్టేన్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో కన్నడ భామ సంపద హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రానికి కిశోర్ కుమార్ సినిమాటోగ్రఫర్.

# తెలంగాణ సంస్కృతికి దగ్గరగా పొట్టేల్




మల్లేశం, వకీల్‌సాబ్ సినిమాలతో నటిగా మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న టాలీవుడ్ భామ అనన్య నాగళ్ల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం పొట్టేల్. 'సవారీ' ఫేం సాహిత్ మోత్ఖురి డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో యువ చంద్ర కృష్ణ హీరోగా నటిస్తున్నాడు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో సాగే కథాంశంతో తెరకెక్కుతున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదల చేసిన బుజ్జి మేక సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. తాజాగా స్వాతంత్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు. గుర్రంగట్టు ప్రాథమిక పాఠశాల ముందు తన కుటుంబంతో దిగిన లుక్ ఒకటి షేర్ చేస్తూ.. ఈ మూవీని దసరా కానుకగా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. అయితే విడుదల తేదీ ఎప్పుడనేది క్లారిటీ ఇవ్వాల్సి ఉంది. పొట్టేల్ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బోనాల పండుగను హైలెట్ చేస్తున్న దృశ్యాలు.. వేడుకల్లో అమ్మవారి ముందు పొట్టేల్‌ను బలి ఇవ్వడం, జోగిని రంగం ప్రదర్శించడం లాంటి విషయాలు సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ చిత్రాన్ని ఎన్ఐఎస్ఏ ఎంటర్‌టైనర్‌మెంట్ బ్యానర్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రగ్యా సన్నిది క్రియేషన్స్ బ్యానర్‌పై సురేష్ కుమార్ సడిగే సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరీ, నీల్ సీన్, చత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# జగ్గూ భాయ్.. ఈ స్టైల్ కేక



తెలుగు సినిమా రంగంలో ఒకప్పుడు ఫ్యామిలీ ఆడియెన్స్ ఎక్కువగా ఇష్టపడే హీరోలలో జగపతి బాబు పేరు టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు. ఆయన నటించిన చిత్రాలు ఒకప్పుడు మహిళా ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టేవి. వరుస సినిమాలతో ఎన్నో బాక్సాఫీస్ హిట్స్ సొంతం చేసుకున్నారు. కానీ, ఒక దశలో తన కెరీర్‌ని మరో కోణంలో మలచుకోవాలని నిర్ణయించుకొని, విలన్‌గా రీఎంట్రీ ఇచ్చారు. ఆ నిర్ణయం ఆయనకు ఎంతగానో కలిసివచ్చింది. విలన్ గా మారిన తరువాత ఆయనకు స్టార్ విలన్ గా గుర్తింపు లభించింది. ఇప్పుడు జగపతి బాబు రెండు చేతులా సంపాదిస్తూ, ఒక పక్క హీరోలకు ధీటుగా ఉండే పాత్రలను చేస్తూనే, మరో పక్క విలన్ గా సపోర్టివ్ రోల్స్ లతో తెలుగు సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పుడాయన బిజీగా ఉంటూ వరుస సినిమాల్లో నటిస్తున్నారు. రేపు రిలీజ్ కాబోతున్న "మిస్టర్ బచ్చన్" సినిమాలో కూడా జగపతిబాబు మరో సరికొత్త పాత్రలో దర్శనమివ్వబోతున్నారు. సినిమాల సంగతి పక్కన పెడితే, ఆయనకు సోషల్ మీడియాలో కూడా మంచి ఫాలోయింగ్ ఉంది. జగపతి బాబు సోషల్ మీడియాలో చురుకుగా ఉంటారు. ఆయన ప్రతి ఫోటోతో పాటు తెలుగులో చమత్కారమైన క్యాప్షన్ రాసి అభిమానులను ఆకట్టుకుంటుంటారు. ఇటీవలే ఆయన బ్లాక్ డ్రస్, సిల్వర్ చైన్స్, స్టైలిష్ బ్యాగ్, బ్లాక్ గాగుల్స్ వేసుకుని స్టైలిష్ లుక్ లో ఒక ఫోటోను షేర్ చేశారు. దీనికి ఆయన "వయస్సు పెరిగేకొద్దీ తగ్గించుకుందామనే ప్రయత్నంలో ఉన్నా.. మీకు ఓకేనా..?" అని క్యాప్షన్ రాసి, అభిమానులను అలరించారు. ఈ క్యాప్షన్ కి అభిమానులు తమదైన శైలిలో స్పందిస్తూ, "మీరు ఇప్పటికీ హీరోలాగానే ఉన్నారు", "మరింత అందం పెంచండి" వంటి కామెంట్స్ చేస్తూ సపోర్ట్ చేస్తున్నారు. ఈ ట్రెండ్ చూస్తుంటే, ముందుముందు జగపతి బాబు ఇంకా స్టైలిష్ లుక్స్ లో కనిపించబోతున్నారని చెప్పడం ఆశ్చర్యం కాదు. ఇక ఆయన వయసు 60 లో ఉన్నా కూడా ఇంకా 30 ఏళ్ళ యువకుడి తరహాలో ఉన్నట్లు మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం జగపతిబాబు నాలుగు సినిమాలు చేస్తున్నారు. అందులో పుష్ప 2 కూడా ఉంది. మరో రెండు ప్రాజెక్టులు కూడా చర్చల దశలో ఉన్నట్లు తెలుస్తోంది.

# మనం ఎలాంటి స్వాతంత్ర్యాన్ని జరుపుకుంటున్నాం?

## ఎక్స్ వేదికగా కోల్‌కతా వైద్యురాలి హత్యాచార ఘటనపై ఉపాసన ఆవేదన



కోల్‌కతా జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనపై కొణిదెల వారి కోడలు ఉపాసన కామినేని 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. కొందరిలో కనీస మానవత్వం ఉండడం లేదని విచారం వ్యక్తం చేశారు. మానవత్వాన్నే అపహాస్యం చేసే ఘటన ఇది అని పేర్కొన్నారు. సమాజంలో అనాగరికత కొనసాగుతుంటే మనం ఎలాంటి స్వాతంత్ర్యాన్ని జరుపుకుంటున్నామని ఆమె ప్రశ్నించారు. దేశ ఆరోగ్య సంరక్షణకు మహిళలే వెన్నెముక అని తెలిపిన ఉపాసన.. ఈ రంగంలోని వర్క్‌ఫోర్స్ లో 50 శాతానికి పైగా మహిళలే ఉన్నారని చెప్పారు. అంతేగాక పలు అధ్యయనాలు మహిళా హెల్త్ వర్కర్లే రోగులతో ఎక్కువ సమయం గడుపుతున్నట్లు తేల్చాయని గుర్తు చేశారు. మహిళలు మన హెల్త్ రంగానికి చాలా అవసరమని పేర్కొన్నారు.అందుకే ఎక్కువమంది మహిళలను వర్క్‌ఫోర్స్ లోకి, అందులోనూ హెల్త్‌కేర్ విభాగంలోకి తీసుకురావడం తన లక్ష్యం అన్నారు. ఈ విభాగంలో వారి అవసరం చాలా ఉందన్నారు. కోల్‌కతా ఘటన నేపథ్యంలో ప్రతి మహిళకు భద్రత, గౌరవం కోసం అందరం కలిసికట్టుగా కృషి చేస్తే తప్పకుండా మార్పు వస్తుందని ఉపాసన చెప్పుకొచ్చారు.



నటనకు ఫుల్‌స్టాప్ పెట్టనున్నారంటూ వస్తోన్న వార్తలపై కంగనా రనౌత్ మరోసారి స్పందించారు. తన తాజా చిత్రం 'ఎమర్జెన్సీ' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఆమె ఈ విషయంపై మాట్లాడారు. ఇండస్ట్రీలో కొనసాగాలా.. లేదా అనేది ప్రేక్షకులు నిర్ణయిస్తారన్నారు. 'నేను నటిగా కొనసాగాలా.. వద్దా అనేది ప్రేక్షకుల తీర్పుపై ఆధారపడి ఉంటుంది. రాజకీయాల్లోకి వస్తానని ఎప్పుడూ అనుకోలేదు. కానీ, ప్రజలు నన్ను గెలిపించి నాయకురాలిని చేశారు. ఏ పార్టీ తరఫున పోటీ చేశాననేది పక్కన పెడితే.. నేను ఎన్నికల్లో పోటీ చేయాలని ప్రజలు బలంగా కోరుకున్నారు. అందుకే నన్ను గెలిపించారు. అలాగే 'ఎమ్జెర్గ÷న్సీ' ఫలితంపై నా నటన జీవితం ఆధారపడి ఉంది. నేను అనుకున్న విజయం సొంతమైతే ఇండస్ట్రీలో ఉంటాను. ఒకవేళ రాజకీయాల్లో నా అవసరం ఎక్కువ ఉందని భావిస్తే ఆ రంగంలోనే కొనసాగుతా. మనకు అవసరమైన, గౌరవనీయమైన చోట ఉండాలి. ప్రస్తుతానికి ఈ విషయంలో నేను ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు' అని చెప్పారు. ఇక కంగనా నటించిన తాజా చిత్రం 'ఎమర్జెన్సీ' ఎట్టకేలకు విడుదలకు సిద్ధమైంది. పలు వాయిదాల అనంతరం సెప్టెంబర్ 6న ప్రేక్షకుల ముందుకు రానుంది. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జీవితం ఆధారంగా ఈ సినిమాని తెరకెక్కించారు. ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తూ నిర్మాతగానూ వ్యవహరించిన కంగనా ఇందిరాగాంధీ పాత్రలో నటించారు. జయప్రకాష్ నారాయణ్ పాత్రలో అనుపమ్ ఖేర్, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ పాత్రలో శ్రేయస్ తల్పడే కనిపించనున్నారు.

# చిత్రసీమలో కొనసాగాలా వద్దా అన్నది ప్రేక్షకుల నిర్ణయం

## ఎమర్జెన్సీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో కంగనా రనౌత్

